క్లుప్తంగా

సీఎం సభను విజయవంతం చేయాలి

కందుకూరు: ఫ్యూచర్ సిటీలో భూమిపూజ చేయడానికి రానున్న సీఎం రేవంత్‌రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావాలని పీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి శనివారం ఓ ప్రకటలో కోరారు. సీఎంతో పాటు మంత్రి శ్రీధర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ తదితరులు హాజరవుతున్నారన్నారు. ఆదివారం ఉదయం 10 గంటల వరకు అందరూ తరలిరావాలన్నారు.

సన్మానం



నర్సింహారావుకు సన్మానం చేస్తున్న స్థానికులు

తుక్కుగూడ: పుర పరిధిలోని రావిర్యాలకు చెందిన పాశం నర్సింహారావు రాష్ట్ర ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ ప్రధాన కార్యాదర్శిగా నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో స్థానికులు శనివారం జెన్నాయిగూడ శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గోనమౌని శివశంకర్, శ్రీశైలం, యాదయ్య, నవీన్, సహదేవ్, లాలయ్య, సురేష్, బాబు, శ్రీకాంత్, శ్రీశైలం, తదితరులు ఉన్నారు.

వరదనీటిలో గ్రీన్‌హోమ్స్ కాలనీ

- ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు
- శాశ్వత పరిష్కారం చూపాలని వేడుకోలు



గ్రీన్‌హోమ్స్ కాలనీలో ప్రవహిస్తున్న వరదనీరు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌లోని గ్రీన్‌హోమ్స్ కాలనీ వరదల్లో చిక్కుకుంది. గత పదిహేను రోజులుగా వరదల్లోనే ఉంది. వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తోం. కాలనీపైన సున్నం చెరువు ఉండడం, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చెరువు నిండి వరదనీరు కాలనీలోకి చేరుతోంది. వెంచర్ ఏర్పాటు చేసిన నిర్వాహకుల తప్పిదాలతో ఈ సమస్యలు తలెత్తుతున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు కాలనీవాసులు పడుతున్న బాధలు గుర్తించి శాశ్వత పరిష్కారం చేసేలా చూడాలని కోరుకుంటున్నారు.

చెరువు పరిశీలన



చెరువును పరిశీలిస్తున్న అధికారులు

తుక్కుగూడ: పాలిక పరిధిలోని రావిర్యాల చెరువులోకి పులిందర్ వాగు నుంచి వరద ఉధృతంగా రావడంతో చెరువు నిండుకుండలాగా మారింది. అలుగు పారడంతో రైతుల పంటలు నీట మునిగాయి. దీంతో రైతులు ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శనివారం ఇరిగేషన్, ఆర్అండ్‌బీ, మున్సిపల్ అధికారులు అలుగును పరిశీలించారు. రైతులు నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈఈ సురేశ్‌బాబు మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ.వాణి, ఇరిగేషన్ ఏఈ గోవిందు, ఆర్అండ్‌బీ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

హస్తినాపురం:రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగునంగా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధి ఖాద్రికాలనీలో శనివారం ఆయన మాజీ కార్పొరేటర్ పద్మానాయక్‌తో కలిసి పర్యటించగా వివిధ సమస్యలు స్థానికులు వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో మంజూరైన మంచినీటి సదుపాయాలు, వీధిదీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానన్నారు. కాలనీలో కొన్ని చోట్ల మాత్రమే డ్రైనేజీ సౌకర్యం ఉందని, మిగతా ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేస్తామని, డ్రైనేజీ పూర్తయిన ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి చొరవ చూపుతానన్నారు. సత్యంచారి, రమావత్ శ్రీనివాస్‌నాయక్, నల్ల నాగిరెడ్డి, భిక్షపతి చారి పాల్గొన్నారు.

పల్లెల్లో పంచాయతీ సందడి

స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి! పంచాయతీకి కేటాయించినప్పటికీ.. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో కొంత మార్పులు చేర్పులు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటించనప్పటికీ.. పల్లెల్లో రాజకీయ వేడి రాజుకుంది. ఆశావహుల్లో హడావుడి మొదలయింది. రాజకీయ పార్టీల నేతలు అభ్యర్థుల వేట మొదలు పెట్టారు.

రిజర్వేషన్లు ఖరారు!
- అధికారికంగా ప్రకటించని అధికారులు
- ఆశనిరాశలో ఆశావహులు
- అభ్యర్థుల వేటలో పార్టీలు
- వేడెక్కిన రాయకీయం

మహేశ్వరం: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. మండల పరిధిలో 30 గ్రామ పంచాయతీలు, 13 ఎంపీటీసీ స్థానాలు ఉండగా.. వాటికి రిజర్వేషన్లు కేటాయించారు. దిల్‌వార్‌గూడ(ఎస్టీ–మహిళ). కొత్వాల్‌చెర్వు తండా(ఎస్టీ–మ). నాగుల్‌దోని తండా(ఎస్టీ–మ). గంగారం (ఎస్టీ–జనరల్). మొహబ్బత్‌నగర్(ఎస్టీ–జ). పడమటితండా(ఎస్టీ–జ). కల్వకోల్(ఎస్సీ–మ). మాణిక్యమ్మగూడ(ఎస్సీ–మ). పోరండ్ల(ఎస్సీ–మ). ఘట్టుపల్లి(ఎస్సీ–జ). కోళ్లపడకల్(ఎస్సీ–జ). తూప్రఖుర్దు(ఎస్సీ–జ). డబిల్‌గూడ(బీసీ–మ). దుబ్బచర్ల (బీసీ–మ). నాగిరెడ్డిపల్లి(బీసీ–మ). రామచంద్రగూడ(బీసీ–మ). సుభాన్‌పూర్(బీసీ–మ). గొల్లూరు(బీసీ–జ) మన్సాన్‌పల్లి(బీసీ–జ). నాగారం(బీసీ–జ). నందుపల్లి(బీసీ–జ). పెండ్యాల(బీసీ–జ). తుమ్మలూరు(బీసీ–జ). ఆకన్‌పల్లి(జనరల్–మ). అమీర్‌పేట్(జనరల్–మ). సిరిగిరిపురం(జనరల్–మ). హబీబుల్లాగూడ(జనరల్). మహేశ్వరం(జనరల్). పడమటి తండా(జనరల్). ఉప్పుగడ్డ తండా(జనరల్)గా కేటాయించారు.



ఎంపీటీసీ స్థానాలు
మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు 13 మంది (ఎంపీటీసీ) ఉన్నారు. నాగారం(ఎస్టీ–మహిళ). మన్సాన్‌పల్లి(ఎస్టీ–జనరల్). దుబ్బచర్ల(ఎస్సీ–జ). మాణిక్యమ్మగూడ(ఎస్సీ–జ). తుమ్మలూరు(ఎస్సీ–మ). అమీర్‌పేట్(బీసీ–జ). గొల్లూరు(బీసీ–జ). కోళ్లపడకల్(బీసీ–మ). మహేశ్వరం–1(బీసీ–మ). మహేశ్వరం–2(బీసీ–జ). మహేశ్వరం–3(జనరల్) సిరిగిపురం(బీసీ–మ). కల్వకోల్(జనరల్–మ)., మహేశ్వరం జెడ్పీటీసీ(బీసీ–మ)లకు రిజర్వేషన్ కల్పించారు. ఇదిలా ఉండగా.. మండలంలో మొత్తం 44,589 మంది ఓటర్లు ఉండగా.. అందులో పురుషులు 22,233, మహిళలు 22,351, ఇతరులు 5 మంది ఉన్నారు.

35 పంచాయతీ.. 16 ఎంపీటీసీ

కందుకూరు: స్థానిక ఎన్నికలకు రిజర్వేషన్లను ఖరారు అయ్యాయి. కందుకూరు మండలంలోని 35 గ్రామ పంచాయతీ స్థానాలకు ఇలా ఉన్నాయి. దాసర్లపల్లితండా(ఎస్టీ–మహిళ). పెద్దమ్మతండా(ఎస్టీ–మ). దావూద్‌గూడ(ఎస్టీ–జనరల్), అన్నోజిగూడ(ఎస్టీ–జ). బేగరికంచె(ఎస్టీ–జ). ఆకులమైలారం(ఎస్సీ–జ). ధన్నారం(ఎస్సీ–జ). దెబ్బడగూడ(ఎస్సీ–జ). గూడూరు(ఎస్సీ–మ). కొత్తూర్(ఎస్సీ–జ). ముచ్చర్ల(ఎస్సీ–మ). తిమ్మాపూర్(ఎస్సీ–మ). రాచులూరు(ఎస్సీ–మ). కొలన్‌గూడ(బీసీ–జ). మాదాపూర్(బీసీ–జ). సాయిరెడ్డిగూడ(బీసీ–మ). పులిమామిడి(బీసీ–జ). బైరాగిగూడ(బీసీ–జ). లేమూరు(బీసీ–మ). అగర్‌మియాగూడ(బీసీ–మ). బేగంపేట(బీసీ–మ). గుమ్మడవెల్లి(బీసీ–మ). జైత్వారం(బీసీ– జ). కందుకూరు(బీసీ–జ). మీర్‌ఖాన్‌పేట(బీసీ–జ). నేదునూరు(బీసీ–మ). సార్లరావులపల్లి(జనరల్), మురళీనగర్(జనరల్–మ) బాచుపల్లి(జనరల్), జబ్బార్‌గూడ(జనరల్), కటికపల్లి(జనరల్–మ). చిప్పలపల్లి(జనరల్–మ). సరస్వతిగూడ(జనరల్), దాసర్లపల్లి(జనరల్), కొత్తగూడ(జనరల్–మ)గా కేటాయించారు.

16 ఎంపీటీసీ స్థానాలు..
ముచ్చర్ల(ఎస్టీ–జనరల్). గూడూరు(ఎస్సీ–మహిళ). రాచులూరు(ఎస్సీ–మ). కొత్తూర్(ఎస్సీ–జ). ఆకులమైలారం(ఎస్సీ–జ). మీర్‌ఖాన్‌పేట(జనరల్–మ). జైత్వారం(జనరల్–మ). చిప్పలపల్లి(జనరల్), పులిమామిడి(జనరల్), దెబ్బడగూడ(బీసీ–జ), గుమ్మడవెల్లి(బీసీ–జ). నేదునూరు(బీసీ–జ). తిమ్మాపూర్(బీసీ–జ). కందుకూరు(బీసీ–మ). లేమూరు(బీసీ–మ). దాసర్లపల్లి(బీసీ–మ)లకు రిజర్వేషన్ కల్పించారు.

వృద్ధులకు భరోసా



వృద్ధురాలికి ఆహార పదార్థాలతో కూడిన కిట్‌ను అందజేస్తున్న ఇన్‌స్పెక్టర్ సుధాకర్

పహాడీషరీఫ్: ఒంటరిగా జీవిస్తున్న వృద్ధుల భద్రత, సంక్షేమం కోసం పోలీస్ వ్యవస్థ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని బాలాపూర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం.సుధాకర్ పేర్కొన్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్ బి.సుధీర్ కుమార్ శ్రీకారం చుట్టిన 'గోల్డెన్ కేర్.. మన కోసం శ్రమించిన వారికి మన సంరక్షణ' కార్యక్రమంలో భాగంగా పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలాపూర్, మల్లాపూర్, సుల్తాన్‌పూర్, ఎర్రకుంట, షాహీన్‌నగర్, వెంకటాపూర్‌లలో ఒంటరిగా ఉంటున్న వృద్ధులకు శనివారం నిత్యావసరాలకు సంబంధించిన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. రాచకొండ పోలీసులు తీసుకున్న ఈ అడుగు మానవతా విలువలు, బాధ్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. చట్టాన్ని రక్షించే వారు మానవీయతను కూడా మరిచి పోకుండా సేవలందిస్తారన్నారు. కార్యక్రమంలో పోలీసులు కోటేశ్వర్‌రావు, సుధాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు



బడంగ్‌పేట్: బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు



బడంగ్‌పేట్: కార్పొరేషన్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళా అధికారులు, సిబ్బంది

బడంగ్‌పేట్: కార్పొరేషన్‌లోని మహిళలు శనివారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎదురుగా ఉన్న ప్రజాభవన్‌లో తీరొక్క పూలతో పేర్చి బతుకమ్మలు పేర్చి.. ఆడిపాడారు. ఈ వేడుకల్లో కమిషనర్ పి.సరస్వతి, ఏఎంసీ జాన్ కృపాకర్, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కళాశాలలో..
కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం బతుకమ్మ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు విద్యార్థినులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి వివిధ రంగుల పూలతో బతుకమ్మలు పేర్చారు. అనంతరం కళాశాల ఆవరణలో కాలేజీ నిర్వాహకులు, విద్యార్థులు అందరూ ఒకచోట చేరి బతుకమ్మ ఆడారు.

కొండా లక్ష్మణ్ సేవలు చిరస్మరణీయం



బడంగ్‌పేట్: నివాళులర్పిస్తున్న కమిషనర్ సరస్వతి, అధికారులు

పహాడీషరీఫ్: రాష్ట్ర చేనేత సహకార రంగానికి ఎంతో కృషి చేసిన ఘనత కొండా లక్ష్మణ్ బాపూజీకి దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు మస్న రవికుమార్ అన్నారు. బాపూజీ జయంతి సందర్భంగా జల్‌పల్లి మున్సిపాలిటీలోని శ్రీరాం కాలనీలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బీమనపల్లి వెంకటేశ్, కెంచె శ్రీకాంత్, ఒగ్గు శ్రీనివాస్, పాలాది శ్రీనివాస్, కంది భిక్షపతి, ఖడ్గం శ్రీహరి, గుర్రం నరేశ్, ఉప్కెమూరి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేటలో..
బడంగ్‌పేట్: పోరాటయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని శనివారం బడంగ్‌పేటలో మున్సిపల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



పహాడీషరీఫ్: నివాళులర్పిస్తున్న నాయకులు

ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిషనర్ పి.సరస్వతి, ఏఎంసీ జాన్ కృపాకర్, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, ఆర్వో వేణుగోపాల్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నేత్రపర్వంగా చక్రతీర్థం



స్వామివారికి చక్రతీర్థం చేయిస్తున్న పురోహితులు

పహాడీషరీఫ్: ఐదు రోజులుగా కనుల పండువగా కొనసాగిన మామిడిపల్లి శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు శనివారం ముగిశాయి. ఉదయం హవనము అనంతరం భక్తుల కోలాహలం నడుమ స్వామివారిని మంగళ వాయిద్యాలతో కోనేరుకు ఊరేగింపుగా తీసుకెళ్లి, చక్రతీర్థం చేయించారు. స్వామివారి స్నానం అనంతరం భక్తులు సైతం పెద్దఎత్తున కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు సుధీర్‌కుమార్ పర్యవేక్షణలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కార్యక్రమం కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, నాయకుడు దేపభాస్కర్‌రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారిని ఆలయ కమిటీ తరఫున ఘనంగా సన్మానించారు. సాయంత్రం నిర్వహించిన ధ్వజారోహణంతో ఉత్సవాలు ముగిశాయి.



స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు టమాటా రూ.15, వంకాయ రూ.28, బెండ రూ.35, పచ్చిమిర్చి రూ.40, కాకరకాయ రూ.23, బీరకాయ రూ.45, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.18, క్యారెట్ రూ.40, దొండ రూ.40, ఆలుగడ్డ రూ.23, ఉల్లిగడ్డ రూ.16, గోకరకాయ రూ.55, దోసకాయ రూ.18, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.18, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.45.

ఉచిత వైద్య శిబిరం

నాగోలు: వర్షాకాలంలో ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ పార్టీ రాష్ట్ర సమితి సభ్యురాలు ఎండీ ఫైమీదా అన్నారు. శనివారం నాగోలు డివిజన్ సాయినగర్ హాట్స్‌లోని పార్టీ కార్యాలయంలో చిల్డ్రన్ హాట్స్ ఫౌండేషన్ సాయినగర్ కమిటీ ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు.

శివలింగానికి మహిమలు ఉన్నాయంటూ..

- రూ.2కోట్లకు విక్రయించేందుకు యత్నం
- నలుగురి రిమాండ్

నాగోలు: పురాతన శివలింగానికి మహిమలు ఉన్నాయని, దానిని ప్రతిష్ఠించిన వారికి అదృష్టం వరిస్తుందని దాన్ని రూ. 2 కోట్లుకు విక్రయించడానికి ప్రయత్నిస్తున్న నలుగురిని రిమాండ్‌కు తరలించిన ఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్ వివరాల ప్రకారం..నల్గొండ జిల్లా, దామరచర్ల మండలం, కల్లెపల్లికి గ్రామానికి చెందిన ధీరావత్ నరేందర్ గ్రామంలో ఉన్న బంగారు మైసమ్మ దేవాలయంలో పూజారి. రాజేంద్రనగర్ చెందిన మధుబన్ కాలనీ చెందిన మోండిటోక ఇమ్మాన్యుయేల్ అలియాస్ నాని నగరంలో భూగర్భ జల సర్వేయర్. మౌలాలికి చెందిన పబ్బోజో బ్రహ్మాచారి వడ్రంగి. నల్గొండ జిల్లా, పెద్దవూర మండలం, తుంగతుర్తికి చెందిన పోలేపల్లి సుధాకర్ ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నలుగురు అప్పుల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్రమంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఓ అవకాశం కోసం వేచి చూస్తున్నారు. ఈ క్రమంలో నల్గొండ జిల్లా దామరచర్ల మండలం, బోతాలపాలెం గ్రామ శివారులోని బైరాంవాని చెరువు గట్టున నందిబోడు వద్ద రాతి విగ్రహం శివలింగం ఉందని తెలుసుకున్నారు. ఇది 13 వ శాతాబ్దనికి చెందినదని చుట్టుపక్కల గ్రామస్తులు ఇప్పటికి భక్తి శ్రద్ధలతో పూజిస్తున్నారు. అక్కడ ఉన్న శివలింగం దొంగిలించడానికి నిర్ణయించుకుని 2023 ఫిబ్రవరిలో శివాలయాన్ని తవ్వి అక్కడ శివలింగం రాత్రి విగ్రహం దొంగలించి బచ్చుపల్లిలోని పాడుబడిన పాత ఇంట్లో దాచిపెట్టారు. ఈ విషయం తెలిసిన బోతాలపాలెం గ్రామస్తులు శివలింగం దొంగతనం గురించి వాడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కొన్ని రోజుల తర్వాత ఆ శివలింగంను బ్రహ్మాచారికి అప్పగించారు. అప్పటి నుంచి వారు 13వ శతాబ్దానికి చెందినదని, చారిత్రక పురాతన రాతి విగ్రహమైన శివలింగానికి మహిమలు ఉన్నాయని దానిని ప్రతిష్ఠించిన వారికి అదృష్టం తెస్తుందని చెప్పుకుంటూ తిరుగుతూ రూ.2 కోట్లుకు విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారు. శుక్రవారం ఎల్‌బీనగర్ మెట్రో ఫ్రీ పార్కింగ్‌లో వద్ద శివలింగాన్ని రూ. 2 కోట్లకు విక్రయించనున్నట్లు తెలుసుకున్న ఎల్‌బీనగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నలుగురిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

శక్తి స్వరూపిణి నమోస్తుతే



మహేశ్వరం: లలితత్రిపుర సుందరి దేవిగా అమ్మవారు

తుక్కుగూడ: మంఖాల్ మహంకాళి, రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో ఆరో రోజు శనివారం అమ్మవారు లలిత త్రిపురసుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

పోచమ్మ ఆలయంలో..
బడంగ్‌పేట్: కార్పొరేషన్‌లోని పోచమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను శనివారం మాజీ మేయర్ చిగురింత పారిజాత దర్శించుకొని, పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, వంగేటి ప్రభాకర్‌రెడ్డి, నాయకులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.



మహేశ్వరం: శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

ఘనంగా హోమం
మహేశ్వరం: శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆరోరోజు అమ్మవారు లలితత్రిపుర సుందరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. అలయంలో లలితత్రిపుర సుందరిదేవి హోమం, అన్నదానం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించాచు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవాదాయ , అధికారులు తగు చర్యలు తీసుకున్నారు.

సరూర్‌నగర్‌లో..
హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ డివిజన్ పంజాల అనిల్‌కుమార్ కాలనీలో విజయదుర్గాదేవి ఆలయంలో శనివారం అమ్మవారు లలితాత్రిపుర సుందరిదేవి అలంకరణతో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.



తుక్కుగూడ: శ్రీలలిత త్రిపురసుందరిగా అమ్మవారు



బడంగ్‌పేట: దుర్గామాతను దర్శించుకున్న మాజీ మేయర్ పారిజాత, మాజీ కార్పొరేటర్లు



హుడాకాంప్లెక్స్: పూజలో పాల్గొన్న ఆలయ కమిటీ నిర్వాహకులు

మహిళల హక్కుల పరిరక్షణే లక్ష్యం

మలక్‌పేట: ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా కల్పిస్తున్న సేవలు, చట్టాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సెక్రటరీ పద్మజ రమణ అన్నారు. దేవీనవరాత్రి, బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద ఆదేశాల మేరకు దిల్‌సుఖ్‌నగర్ అనిబీసెంట్ ఉమెన్స్ కాలేజీలో సైబర్ భద్రత, సామాజిక మాధ్యామాల వినియోగం, శారీరక, మానసిక ఆరోగ్యం, స్వయం రక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల స్థితిగతులు మెరుగుపరచడానికి, బాధిత మహిళలకు తోడ్పాటు అందించడానికి కమిషన్ కృషి చేస్తుందన్నారు. మహిళల హక్కులను పరిరక్షించడం, వివక్షత తొలగించమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజవల్లి, కాలేజీ సెక్రటరీ డాక్టర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.